
# సిగరెట్లు మానేద్దాం

బీనాదేవి





ఆకాశంలో చుక్కలేవు.

భూమ్మీద లైట్లూ లేవు.

పైనా, కిందా, యెటు చూసినా ... దాని బతుకులా అతి భయంకరమైన చీకటి.

ఆ చీకట్లో...మా డాబామీద....

నాలుగే నాలుగు నక్షత్రాలు ... మి గురు పురుగుల్లా మిణుకు మిణుకు మంటున్నా ...యి.

"అగ్గిపెట్టివ్వండి బాసుగారూ" ... న్నరు మావారు సిగరెట్టు యాష్‌ట్రేలో పడే...

నాలుగింట్లో ఒక నక్షత్రం రాలిపో...ంది.

"సారీ సర్. నేను సిగరెట్లు మానే...ను." అన్నాడతను తన దగ్గర అగ్గిపెట్టె లే...దుకు ఎపోలజెట్టిగ్గానూ, సిగరెట్లు మానేసి...దుకు కొంచెం గర్వంగానూ. అతను పాపం ...నిషి మంచివాడేకాని అప్పుడప్పుడు అతన్ని ...ంధీ గారు ఆవహిస్తూవుంటారు.

"నేను నమ్మను" అన్నాడు నా...యణ రావు, మా వారికి అగ్గిపెట్టె అందిస్తూ.

"నేను నమ్ముతాను" అన్నాడు ...వారు అగ్గిపుల్ల అంటిస్తూ. "సిగరెట్లు ...మానెయ్యడం చాలా తేలిక. నేను లక్షసా...మానేశాను." అన్నారు ఆయన మళ్ళీ.

"ఈ కొటేషను మీది కాదు. ...ర్క్ ట్వైన్‌ది"అన్నాన్నేను ఉక్రోషంగా. ...న్ను చంపేస్తాను అని ఎవరయినా అంటే ...హార్లే పాపం అని క్షమించగలను. కాని నేను సిగరెట్లు మానేశేను." అన్న వాడిని ...త్రం చస్తే క్షమించలేను."

భళ్ళున నవ్వేరు మావారు.

ఆ నవ్వుకి....నారాయణరావు కా...ల్తున్న సిగరెట్టు పొగ గబుక్కున మింగేసి ...క్కిరి బిక్కిరై పోయేడు.

పిట్ట గోడమీద పడుకున్న ...పిల్లి దబ్బున కిందపడి పరిగెత్తి పారిపో...ది.

అంతవరకు చీకటిగా వున్న ఆ...ంలో గబుక్కున నక్షత్రాలన్నీ ఒక్కసా... వెలిగేయి.

నవ్వడం అయిపోయేక "క్రితం ...మ్మలో నా పేరు ఆదేలే. యింతకీ ...రెట్లు మానెయ్యవచ్చు హార్ట్ ఎటాక్ ...స్తే" అన్నారు మళ్ళీ.

"ఇది యీ జన్మ కొటేషన్ ...లు. హతోస్మి."

"గురువుగారూ, యీ మధ్య ...కేదో చిన్న హార్ట్ ఎటాక్ లాంటిది....' ఆగి పోయేడు రామ్మూర్తి.

ఈసారి వేదాంతిలా చిన్న ... నవ్వు మాత్రమే నవ్వేరు మావారు. నవ్వుని అలాగే ఉంచి"....లాంటివి కాదు. హార్ట్ ఎటాకే వచ్చింది. నా డాక్టరు యేం తున్నాడను కున్నావు? బొడ్డూడలేదు గుంటడికి. "ఎప్పటి నుంచి సిగరెట్లు కాలుస్తున్నారు" అన్నాడు. "నువ్వు పుట్టకముందునుంచి" అన్నాను. "రోజుకి ఎన్ని కాలుస్తార"న్నాడు. చెప్పేను. అంతే మరి నోటంట మాటరాలేదు మానవుడికి. ఆ షాక్‌కి కొంపతీసి హార్ట్ ఎటాక్ రాలేదు కదా అని భయం వేసింది నాకు. అతని బాధ చూడలేక ఆరు వారాలు సిగరెట్లు మానేశేను. యింతకీ యీ సిగరెట్లు యీ హార్ట్ ఎటాక్‌లు నన్నేం ...య్యవు నేను మహర్షిని" అన్నారు కళ్ళు మూసు కొని, మఠం వేసుని, సిగరెట్టు కాలుస్తున్న మహర్షిలా.

ఆయన మహర్షి అవునో కాదో నాకు తెలీదు కాని, యీ సిగరెట్ల లెక్చర్లు విని నా బుర్ర పిచ్చెక్కిపోతోంది. ప్రతి గొంగళి పురుగు సీతాకోక చిలక అవుతుంది (ట).

కాని ప్రతి ప్లీడరు జడ్జీ కాలేదు.

మావారు గొంగళిపురుగు దశలా వున్న రోజుల్లో....

ఆవేళ.......

అన్నానికి రావడమే ఆకలిమీదున్న పెద్ద పులిలా ఆవురావురుమంటూ వచ్చేరు.

పీటమీద కూర్చున్నారు - అప్పటికింకా మేమింకా డైనింగు టేబుల్ యెత్తుకి యెదగ లేదు-

పీటకింద భూమి సొట్టపోయింది.

భూదేవి బాధగా మూలిగింది.

బర్మాలో భూకంపం వచ్చింది.

ఆకలితో వున్న పులి అందినంత వరకు తిని వెళ్ళిపోతుంది తప్ప ఆర్గుమెంట్లు చెప్పదు.

అన్నం కలుపుతున్నారు.


రెప్ప వేసేసరికి కంచలో అన్నం లేదు.

ఇదేంవిటి? కలా? మాయా?

ఏదీ కాదు. ఎదురుగోడని పప్పు అన్నం పిడక ఉంది.

ఈసారి నేను రెప్ప వెయ్యలేదు.

"దెయ్యం పట్టిన దాన్లా అలా చూస్తావేం విటి? యీ బెండ బొగ్గులు తీసికెళ్ళి వేరుశనక్కాయలు అమ్ముకునేవాడికిచ్చేసి. కుంపట్లో వేసుకుంటాడు." కూరప్లేటు ఫ్లయింగ్ సాసరులా యెగిరి గుమ్మందాటి వాకట్లో కరి




వేపాకు మొక్కదగ్గర నీళ్ళలో ్నానం చేస్తున్న పిచ్చిక పిల్లకి తదిలింది.

భగవాన్! ఆ పిచ్చిక పిల్ల చచ్చి ోలేదు కదా!

గబుక్కున కళ్ళు మూసేసుకున్నా .

థేంక్ గాడ్! చచ్చిపోలేదు.

మళ్ళీ కళ్ళు తెరిచేసరికి గదంతా గాజు పెంకులు, బెండముక్కలు, నా ంతా మజ్జిగ.

నాకు ఒంటిమీదకి తెలివి వచ్చేసరి మా అమ్మమ్మ గారు పెంకులు ఏరుతూ "ఏం టో! నేను నీ అంత ఉన్నప్పటినుంచి యీ కులు యేరుతూనే వున్నాను. ఏం చేస్తాం. వాళ్ళ నాన్న నన్ను తినేసేరు. వీడు నిన్ను ేస్తున్నాడు. కట్టుకున్నదాన్ని సుఖపెట్టడం ఎంత మందికి తెలుసు? కట్టుకున్నాక పడకత ుదు. ఛ! ఛ! ఏఁవిఁటది? లే. లే. తప్పు. ళ్ళు ఒళ్ళు తుడుచికొనిరా. నట్టింట ఆడపిల్ల ంట తడి పెట్టకూడదు. (మొగాడు వం ంట్లో కూర కంచాలు విసరొచ్చునా?) వెర్రిపి .... సాయంత్రానికి వాడే సర్దుకుంటాడు ..." అంటూ పెంకులు పారెయ్యడానికి పె ల్లోకి వెళ్ళింది.

సాయంత్రం అయింది.

వారు సర్దుకోలేదు.

రాత్రి అయింది. అయినా సర్దుకోలే .

సర్దుకోవడం మాట దేవుడెరుగు సలు పడుకోలేదు. కూర్చోలేదు.

అలా నొప్పులు పడుతున్న గొడ్డులా గిర గిర గదంతా తిరుగుతూనే ఉన్నారు.

"భగవాన్! అసలే వీళ్ళ వంశంలో వెల క్కాయంత వెర్రి ఉంది. కొంపతీసి ." యింక ఆలోచించడానికి నాకు ధైర్యం చాల లేదు.

ఆ మర్నాడు, ఆ మర్నాడు, మరో వారం రోజులు....

మా ప్రోగ్రాంలో మాత్రం మార్పేమీలేదు నా స్నానంలో తప్ప. ఒకరోజు చారుస్నానం మరో రోజు మజ్జిగ పులుసు..మా అమ్మమ్మ గాజు పెంకులో కూరముక్కలో ఏరుతూనే ఉంది. మొదట్లో నాకు భయంవేసినా, తర వాత్తరవాత....చెప్పొద్దూ జాలేసింది.

ఒకవేళ ఏదైనా పెద్ద సెన్సేషనల్ కేసు గాని చేస్తున్నారేమో? కొంపతీసి మునసబు ముండాజాడు ఆ కేసు ముంచీలేదుకదా? అసలే వాడొట్టి మూడీఫెలో అట - యింట్లో పెళ్ళాం బాధ పడలేక పొద్దున పదినుంచి రాత్రి పదకొండువరకు అలా కోర్టు చేస్తూనే ఉంటాట్ట, గుమాస్తాలంతా ఒకటే గోల___ కానీ ...కేసు యిన్నాళ్లా!!

ఒకవేళ....ఏదైనా లవ్ ఎఫైరేమో!

ఛ! ఛ! అంత సరసత కూడానా మాన వుడికి!!

మరేఁవిఁటి?

సంగతేవిఁటంటే....

"మనం రేపటి నుంచి సిగరెట్లు సిన్సి యరుగా మానేద్దాం" అన్నాట్ట ఆనందరావు. ఆనందరావు అతి ఉత్తముడు. అయితే అతనికి నెలకో, ఆర్నెల్లకో బుద్ధుడు కలలో కొస్తాడు. వచ్చినవాడు వెంటనే వెళ్లకుండా ఓ వారం వుంటాడు.

"నిరభ్యంతరంగా" ఒప్పుకున్నారీయన.

ఇంతవరకు కథ, డైలాగులు బాగానే వున్నాయి. ఆ తరవాత పదిరోజులు కథ క్లైమాక్సు నా చారుస్నానాల్తో గడుస్తోంది.

పదకొండోరోజు.

"ఒరే అబ్బీ. మనం సిగరెట్లు మానీ ం వల్ల జరిగేనష్టాలు నువ్వెప్పుడైనా ఆలో చించేవా?" అనడిగేరు మా వారు ఆనం రావుని.

"....చించలేద" న్నాడతను.

"మొన్న ముకుందం సిగరెట్టు ఆఫర్ చేశాడు. మనం ప్రిన్సిపల్ అంటే ప్రిన్సిపలే కదా. మరింక ఆ దేవుఁడొచ్చి "నరసింగ రావు, ఈ సిగరెట్టు కాల్చు" అన్నా సరే "ఛీ ఫో" అంటాను. ఇంక యీ ముకుందం ఒక లెక్కా? ఒద్దన్నాను పొలైట్‌గానే. దాంతో వాడు ఊరుకోవచ్చునా? ఉహుఁ తేలు మింగినవాడిలా ఒకటే గెంతులు. "ఏం? అక్కడికి నువ్వొక్కడివే బుద్ధిమంతుడివి. మేమంతా వెధవలవేనా? ఈబుద్ధి నీకే పుట్టిందా లేక ఆ బుద్ధభక్తుడు నేర్పేడా? ఈ బోడిసిగరెట్లు మానేసి మూడు మేడలు కట్టేస్తావా? ముప్పై భవంతులు కొనేస్తావా? లేకపోతే కొంపతీసి "నరసింగరావు చాలా మంచివాడు" అన్న బిరుదు కొట్టేద్దామనుకుంటున్నావా? మంచి తనానికి కొలబద్ద సిగరెట్లు కాదు" అంటూ ఉసిరికాయలు దులిపినట్లు దులిపేసేడు. వాడు దులిపినందుకు నేనేం బాధపడలేదు కాని ఇలా మనం ఒక్కొక్కర్ని హర్ట్ చేసుకుంటూ పోతే మనకింక ఫ్రెండన్నవాడు మిగులుతా డంటావా?" అని వాపోయేరు మా వారు.

మిగలరని ఒప్పుకున్నాడు ఆనందరావు.

"నాకేం పాలుపోవడంలేద"ని బాధకూడా పడ్డాడు.

"నీకెప్పుడూ పాలూపోదు. పెరుగూ పోదు" అని జోకేసి వుపాయం ఆలోచించేరు మా వారు.

చదువుకునే రోజుల్లో మా వారు 'లా' కాలేజీ గోల్డ్ మెడలిస్టు (నా గోల్డ్ మా ఆవిడ మెడలో వేస్సేను అంటూ వుంటారు అప్పు డప్పుడు) ఆయన "కాన్‌స్టిట్యూషనల్ లా"లో పాల్కీవాలాని కూడా పరపర నమిలేస్తారు. మరంచేత "విషం యెప్పుడైతే వుందో విరు గుడూ అప్పుడే వుంటుంది. 'లా' ఎప్పుడైతే వుందో ఎమెండ్‌మెంటూ అప్పుడే వుంటుంది. 'లా'ని ఏ చవటైనా చెయ్యగలడు. ఎమెండ్ చెయ్యడంలోనే వుంది గొప్పతనమంతా. ప్రిన్సిపుల్స్ అనేవి యెప్పుడూ మంచివే. కాని....మన ప్రిన్సిపుల్స్ కోసం మరొకడ్ని బాధపెట్టం వుంది చూసేవూ....యిటీజ్ వెరీ

బేడ్. మరింక మన మాట పోకుండా మరొ కడ్నీ బాధపెట్టకుండా వుండాలంటే ఒక వుపాయం వుంది ..." యెఫెక్టు సం ఆగేరు.

ముగ్ధుడై వింటున్నాడు ఆనందరా[వు].

తను అనుకున్న ఎఫెక్టు వచ్చిందన్న నమ్మకం కుదిరేక "....ఏవిటంటే.. మనం తట మనం కొని తాస్తే కాల్చొద్దు కాని ఎవరైనా ఆఫర్ చేస్తే మాత్రం [తీసు]కొని కాలుద్దాం. యేమంటావ్?" అన్నా[డా]యనే మళ్ళీ.

మావారు దుర్యోధనుడైతే ఆన[ంద]రావు కర్ణుడు.

ఆయన శ్రీరాముడైతే అతను హనుమంతుడు.

బ్రహ్మాండంగా వుందన్నాడతను.

## 2

సాంప్రదాయాలు గమ్మత్తుగా ఉం[టా]యి. కొండొకచో అనుకూలంగానూ వుం[టా]యి.

పసిపిల్లల దగ్గరకీ, పేషెంట్ల దగ్గ[ర] వట్టి చేతుల్తో వెళ్ళకూడదు. (దేవుడి దగ్గర కూడా వట)

మందు తాగేవాడెప్పుడూ (జబ్బు[లే]దని మనవి) పక్కవాడికి ఆఫర్ చెయ్య[కుం]డా తాగడు. తాగకూడదు.


సిగరెట్లు కాల్చేవాడు సాధారణంగ (మరీ కక్కుర్తి వెధవైతే తప్ప) పక్క[నవు]న్న వాడికి ఆఫర్ చేస్తాడు-(యీ సాంప్ర[దా]యం అధికార్ల దగ్గరా. ఆడవాళ్ళ దగ్గరా [మా]త్రం చదు)

మనది పవిత్ర భారతదేశం.

సాంప్రదాయాల పుట్టిల్లు. సంస్కృ[తి] మన ఊపిరి. మనం యీ మాత్రంగా బతుక[గలుగుతు]న్నా మంటే దానిక్కారణం మన సత్ సాం[ప్ర]దాయాలే. మన సాంప్రదాయాల్ని, సంస్కృతిని చూసి అమెరికావాడు కూడా అసూయ పడవల్సిందే.

ఏతా వాతా మావారూ, ఆనం[దరా]వూ సిగరెట్లు ఆఫర్లకెప్పుడూ యిబ్బందిప[డ]లేదు. ఇబ్బందంతా పనివున్నా లేకపోయినా [పొ]ద్దున పదినుంచి సాయంత్రం ఐదువరకు [ఆఫీ]స్ రూములోనూ, సాయంత్రం ఐదు[నుం]చి రాత్రి పదివరకూ సెంటర్లోను వుం[డ]లసి రావడమే.

ఆవేళనుంచి నేను మంచినీళ్ళ సా[న] వే[టం] చేస్తున్నాను. మా అమ్మమ్మ గాజుపె[ంకు]ల




ఏరుడుపోయి కృష్ణా, రామా అనుకుంటోంది. ఇది యిలా జరిగినా యీ కథ యిక్కడితో సుఖాంతం అయిపోయేది. కాని....

రోజులెప్పుడూ ఒక్కలాగే జరగవు అన్న మా అమ్మమ్మ ఉవాచకి నిదర్శనంగా, మా వారి ఫ్రెండు పెళ్ళి నిశ్చయమైంది అనుకోకుండా.

ఆ ఫ్రెండుకి అసలు చిన్నప్పటి నుంచి 'పిల్ల'గాలి అంటే పడదు. 'ఆడ' వాసనంటే అసహ్యం. అలాంటి వాడు అకస్మాత్తుగా పెళ్ళిచేసుకుంటున్నాడంటే మా వారు అమిత సంతోషించారు. ఆ సంతోషం అట్టేసేపు నిలవలేదు పెళ్ళి తిరుపతిలో అని తెలియగానే.

"తిరుపతిలో పెళ్ళేవిట్రా నీ మొహం" అని తిట్టేరుకూడా ఆ ఫ్రెండుని.

"పెళ్ళికూతురు మేనత్త మొక్కుకుందిట" అదేదో హత్యాపరాధం అన్నంత దీనంగా అన్నాట్ట ఆ ఫ్రెండు.

"వెంకటరవణమూర్తికీ నీకూ వైరం ఏంలేదు కదా. రావడానికి నీ అభ్యంతరం ఏవిటి?" అడిగేడు ఆనందరావు.

"అజాతశత్రువుని. నాకేవిటి? అండమాన్‌లో చేసుకున్నా నాకేం అభ్యంతరం లేదు. అభ్యంతరం ఒక్కటే. మనకి సిగరెట్లు ఆఫర్‌చేసే వాడెవడూ వుండడు. ఉన్న ఒక్కడూ పీటలమీద కూర్చుంటాడు" బెంగ పెట్టుకున్నారు మావారు. అంత చిన్న విషయం తనకు తట్టనందుకు ఆశ్చర్యపోయేడు ఆనందరావు. అయితే అతను మా వారిలా బెంగపెట్టుకోలేదు, మావారి తెలివితేటల మీద అపారమైన నమ్మకం వల్ల.

అతని నమ్మకం వమ్ముచెయ్యలేదు యీయన.

తక్షణం రాజుకి కబురు చేసేరు "సిరికిం చెప్పడు"లా లేచిరమ్మని.

మరుక్షణమే వచ్చేడతను.


మా వారికి ఆనందరావు మొదటి హనుమంతుడైతే, రాజు రెండో హనుమంతుడు. అందుకే "నేను శ్రీరామచంద్రుడి కంటె గొప్పవాడ్నే అమ్మీ" అంటూంటారు ఆయన.

మావారి ఉపోద్ఘాతాలంటే యిష్టంలేదు. "కమ్ టు ది పాయింట్" మనిషి. అంచేత ఫలానా తారీకున ఫలానా వాడి పెళ్ళికి మనం తిరుపతి వెళ్తున్నాం. తయారుగా వుండమన్నారు రాజుతో.

"ఉండడానికి తనకేం అభ్యంతరంలేదు. కాని తనకీ ఆ ఫలానా వాడికీ వెళ్ళేటంత పరిచయం లేదే" నసిగాడు రాజు.

ఆంజనేయుడు "ఛీ రామా" అన్నాకూడా రాముడికి బహుశా అంతకోపం వచ్చి, వుండదు. మా వారికి మాత్రం తన రెండవ హనుమంతుడు తన మాటకి యెదురు చెప్పగానే సర్రున కోపం వచ్చిందిట. అయితే "మహర్షిలాంటి వాడ్ని" కాబట్టి తమాయించుకున్నారుట.

"ఒరే రాజూ. నువ్వెప్పుడైనా పెళ్ళి శుభలేఖ పూర్తిగా చదివేవా?....లేదు....ఏం?.... అందులో అడుగున బంధు మిత్ర సపరివార సహితంగా అని ఎందుకు రాస్తారో తెలుసా? నీలాంటి చవటలుంటారనే. నీ ఫ్రెండ్సు అందర్నీ తీసుకొనిరా అని అర్థం. మొత్తానికి ఆ శుభలేఖ మొదట యెవడు రాసేడో కాని గొప్ప అనుభవం మీద రాసేడని మాత్రం ఒప్పుకోవాలి మనం...."పిచ్చికబుర్లు మానేసి "బి రెడీ" ఆజ్ఞ వేశారు మావారు. ఆయనది సుగ్రీవాజ్ఞ.



"కలవు లేదురా" మొరపెట్టుకోబోయే డతను.

మావారికి మళ్ళీ సర్రున కోపం వచ్చింది. మళ్లీ తమాయించుకున్నారు. "ఛీ. ఛీ. ఇంత చవటవి. నీతో మీ ఆవిడ కాపరం యెలా చేస్తోందో? ఐ రియల్లీ పిటీ హర్" అని అతని పెళ్లాం మీద జాలిపడి "కలవులుంటే జబ్బులొస్తాయి. జబ్బుచేస్తే కలవలొస్తాయి' డాక్టర్ల దగ్గర సర్టిఫికెట్లుంటాయి. పో. పో. పోయి తయారుగా వుండు" అని ఉపాయం చెప్పేరు.

మొత్తానికి ముగ్గురూ పెళ్ళికి వెళ్ళేరు. మనలో మగపెళ్ళివారంటే మహరాజుతో సమానం. పెళ్లికొడుకు ఫ్రెండ్సంటే ప్రిన్స్ ఆఫ్ వేల్స్‌లు. అనుకున్న టైంకు కట్నం కొంత అటో యిటో అయినా పరవాలేదు కాని పెళ్లికొడుకు ఫ్రెండు అలిగితే మాత్రం పెళ్లి ఆగిపోయే ప్రమాదం వుంటుంది.

అంచేత వీళ్లకి కాఫీ, భోజనాల్తోపాటు, పేకలు, సిగరెట్లు విరివిగా సప్లై అయేయిట.

"అఫ్‌కోర్స్ నాకై నేనుగా ఒక్క సిగరెట్టు కూడా ముట్టుకోలేదు. ఒక్కొక్కటి ఆఫర్ చెయ్యటం ఎవరికైనా విసుగే కదా. అంచేత రాజు రెండేసి పేకెట్లు ఒక్కసారే యిచ్చేసేవాడు.... అయిడియా నాదే అనుకో. యు మస్ట్ బి ప్రౌడ్ ఆఫ్ యువర్ హజ్బెండ్" అన్నారు మా వారు పెళ్లినుంచి తిరిగొచ్చిన్నాడు రాత్రి నా మొహం మీదికి సిగరెట్ పొగ వదుల్తూ.

ఆ సిగరెట్ నేను ఆఫర్ చెయ్యలేదు.

మరి "యిదేఁవిటి?" అన్నాను పొగ నుంచి తప్పించుకుంటూ.

''అదంతే''అన్నారు భగవద్గీత బోధిస్తున్న కృష్ణుడిలా.

అదేఁవిటో తరవాత ఆనందరావు చెప్పేడు.

లగ్నం అయేవరకూ జలపాతంలా పారిన సిగరెట్లు మంగళసూత్ర ధారణ అయిన మరు క్షణం టక్కున ఆగిపోయేయిట. యీ సంగతి ఊహించని రాజు అక్షింతలు అందుకొని ఊర్లోకి షికారెళ్ళేట్ట.

"యిడియట్. క్షణం కాలు నిలవదు. మనం వచ్చింది పెళ్ళికా, షికార్లకా?" అని తెగ విసుక్కున్నారట మావారు. పోనీ వెళ్ళిన వాడు వెంటనేవచ్చేడా? వస్తే కథేఁ వుంటుంది? మా వారికీ ఆనందరావుకీ నాలిక పిడచకట్టుకు పోతోందిట. బుగ్గలు పీకేస్తున్నాయి. పెళ్ళి వాడుకు కనిపించినా బావుణ్ను?

"కన్యాదానంకూడా కాకుండానే కొంగు పట్టుకొని తిరిగే పీడెందుకు పనికి వస్తాడు? అమ్మాయితో ఒకటే నవ్వులు, కబుర్లు. సిగ్గయినా లేదు" యిదీ మావారి అమూల్య అభిప్రాయమే. అయితే ఎంతటి ఆపదలో నా సరే ఆయన బుర్ర పాదరసంతో పరి గెడుతుంది.

"ఒరే ఆనందం" పిల్చేడు.

"ఓయ్" అని పలకడానికి నాలిక యెండి పోయిన ఆనందరావు జాలిగా చూశేడు.

"ఒరే ఆనందం. నేనోమాట చెప్తాను. విను. మనం యిలా సిగరెట్లు కాల్చం. సినీ మాలు చూడ్డం. పెళ్లాన్ని పలకరించం అంటూ మనమీద మనవేఁ ఆంక్షలు పెట్టుకుంటే ఇంక మనం బతకడం దేనికి? అసలు లైఫ్‌లో థ్రిల్ వుంటుంది. థ్రిల్ లేని బతుకెందుకురా? వట్టి ... అదుగో.... మన మునసబుని చూడూ. ... సిగరెట్టు లేదు. సరదా లేదు. పులుసు ...న పిల్లిలా మొహం పెట్టుకొని పగలంతా ...పల్ని రాత్రి మరొకర్ని తిసీడం. ఛీ. ఛీ. ...ంక.... ఈ ప్రిన్సిపుల్స్ అంటావా.... యివి ...నం పెట్టుకున్నవే. మనం పెట్టుకున్న దాన్ని, మనవేఁ తీసేసుకోవచ్చు నిక్షేపంగా. అసలీ, రూల్సు అనేవి అతిక్రమించడానికే అన్నాడో మహానుభావుడు. అదీ కాక మన లైఫ్ సిగరెట్ ఖరీదు చెయ్యదంటావా?...." అన్నారుట మావారు.

ఆనందరావు ఏఁవీఁ అన్లేదు.

వెళ్ళి సిగరెట్లు కొనితెచ్చేడుట. అదీ కథ.

"హార్ట్ యెటాక్ వచ్చేకకూడా సిగరెట్లు కాలుస్తున్నారంటే...." మధ్యలోనే ఆపేసేడు రామ్మూర్తి.

యీసారి నిజంగానే మహర్షిలా నవ్వేరు మావారు.

"మా మాఁవఁ, అంటే యీవిడ బాబు... అతను సిగరెట్లు కాల్చలేదు సరికదా నేను ఈ గదిలో సిగరెట్ కాలుస్తే పక్క గదిలో వుండేవాడు.... ఏవేఁ అమ్మడూ.... అంతేనా.. ఆఖర్న ఏవఁయ్యేడు? హార్ట్ యెటాక్ వచ్చి హరీమన్నాడు.... నేను చైన్‌స్మోకర్ని. నాకూ యెటాక్ వచ్చింది. పోయింది. ఎలా వున్నానో చూస్తున్నారుకదా .... ఇనప స్తంభంలా వున్నాను...." అంటూ సిగరెట్ అంటించేరు.

